జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ బుధవారం 4 నవంబర్ 2026 సంపుటి : 16 సంచిక : 207 పేజీలు : 8 వెల : 1/-

RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.20 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వృతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న స్టాఫ్ రిపోర్టర్, విలేకరుల ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

క్యాసంపల్లిలో అభివృద్ధి పనులకు పెద్దపీట

మహిళా సంఘ భవనానికి స్లాబ్ పనులు ప్రారంభం

గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లు, ఇంకుడు గుంతలు, సోక్‌పిట్లను పరిశీలించిన ఎంపీవో త్రివేద్



కామారెడ్డి రూరల్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు ఊపందుకుంటున్నాయి. గ్రామంలో మహిళా సంఘాలకు సొంత భవనం అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నిర్మిస్తున్న మహిళా సంఘ భవనానికి మంగళవారం స్లాబ్ పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ కొబ్బరికాయ కొట్టి స్లాబ్ పనులకు శ్రీకారం చుట్టారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఎంతో ఉపయోగక రంగా ఉండనుంది.

గ్రామాభివృద్ధి పనులపై ఎంపీవో ప్రత్యేక పరిశీలన!

మహిళా సంఘ భవన నిర్మాణ కార్యక్రమం అనంతరం కామారెడ్డి మండల ఎంపీవో త్రివేద్ క్యాసంపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పంచాయతీ నిర్వహణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టారు.

వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి)నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులకు అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ రాబోయే యాసంగి (రబీ) సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గడం, భూగర్భ జలాల మట్టం పడిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో సమావేశం మందిరంలో వ్యవసాయ, నీటిపారుదల, ఉద్యానవన తదితర సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో యాసంగి పంటల ప్రణాళిక, నీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నీటి వనరులు పరిమితంగా ఉన్నందున అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో అధిక దిగుబడి, ఆదాయం పొందగలిగే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పెసర, మినుములు, కందులు వంటి పప్పుధాన్యాలు, సూర్యకాంతి, వేరుశనగ, నువ్వులు వంటి నూనెగింజలు, జొన్న, సజ్జ, మొక్కజొన్న వంటి చిరుధాన్యాలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలన్నారు.

క్యాసంపల్లిలో ఇందిరమ్మ ఇళ్లపై విద్యుత్ వైర్ల ముప్పు



ఇళ్లపై నుంచే వెళ్తున్న విద్యుత్ తీగలు.. బిక్కుబిక్కుమంటున్న లబ్ధిదారులు

ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోని విద్యుత్ అధికారులు

సమస్య పరిష్కరించకుంటే జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయిస్తాం..

బాధిత గ్రామస్తుల హెచ్చరిక

కల్తీ ఆయిల్‌పై అధికారులకు అమిత ప్రేమ ఎందుకో..?

- ఉమ్మడి జిల్లా కేంద్రంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ లు ఉన్నారా..?
- చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడ..?
- తనిఖీలు శూన్యం కాలయాపన
- లూజ్ ఆయిల్ విచ్చలవిడిగా అమ్మకం
- శాంపిల్స్ తీసుకోవడంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు విఫలం..?
- వరుస కథనాలతో స్పందించని ఫుడ్ సేఫ్టీ..!
- జిల్లా పాలన అధికారి స్పందిస్తారా..?

కామారెడ్డి రూరల్ నవంబర్ 3 ప్రజా జ్యోతి ఉమ్మడి జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా యదేచ్ఛగా అమ్ముతున్న కల్తీ ఆయిల్ పై వరుస కథనాలు వస్తున్న పట్టించుకోని అధికారులు..? సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు జిల్లా కేంద్రంలో తనిఖీలు చేస్తున్నారా లేక కాలయాపన చేస్తున్నారా ప్రభుత్వాన్ని నిబంధనల ప్రకారం ఆయిల్ కంపెనీలపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు వారిపై అమితమైన ప్రేమ ఈ అధికారులకు ఎందుకో..?మార్కెట్లో లభ్యమవుతున్న పల్లి ఆయిల్ సుమారు 150 నుండి 170 వరకు అమ్ముతున్న వైనం.. వాస్తవంగా ఒక లీటర్ పల్లి నూనె



దూడలకు మట్టల మందు పంపిణీ

వెటర్నరీ డాక్టర్ రామచందర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో దూడలకు నట్టల మందులు వేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, మండల పశు వైద్య అధికారి డా.రామ్ చందర్,శ్రీనివాస్ వి ఎల్ ఓ,రాజ్ వీరయ్య జె వివో, మరియు పాడి రైతులు పాల్గొన్నారు. ప్రస్తుత ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల్లో పశువులకు నీటి మరియు గడ్డి కొరత రాకుండా చూసుకోవాలని పాడి రైతులకి సూచిస్తూ, గ్రామాలలో వి బి జి ఆర్ ఏ ఎం జి పథకంలో అవసరం ఉన్న దగ్గర గ్రామ సర్పంచ్ లు నీటి తొట్టెలను నిర్మాణం చేయడానికి గ్రామ పంచాయతీ తీర్మానం చేసి పనులు చేపట్టాలని మరియు



పాడి రైతులు పచ్చి గడ్డిని పెంచుకుంటే ఒక ఎకరాకు 14వేల రూపాయలు అందించడం జరుగుతుంది. కావున పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పాడి పశువులకు గడ్డి



కొరత నుండి కాపాడుకోవాలని మండల పశు వైద్య అధికారి డా.రామ్ చందర్ తెలిపారు.

జిల్లాలో జూదం పేకాట నిర్మూలనకు నాలుగు ప్రత్యేక పోలీసు బృందాల ఏర్పాటు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) 24/7 జూద నిర్వాహకులపై పోలీసుల నిఘా జూదం నిర్వహించే స్థావరాలపై ఆకస్మిక దాడులు.జూదానికి బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు కుటుంబాలను రోడ్డున పడేయొద్దు జూదం జీవితాలను చిన్నాభిన్నం చేసే వ్యసనం.. యువత బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దు జూదం కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై ప్రభావం పడే అవకాశం.జూదం ఆడుతున్నా, నిర్వహిస్తున్నా వెంటనే కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వండి.సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతాం.

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర.....!

జిల్లాలో జూదం, పేకాట కార్యకలాపాలను పూర్తిస్థాయిలో అరికట్టే లక్ష్యంతో జిల్లా ఎస్పీ నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉంటూ జిల్లావ్యాప్తంగా జూదం నిర్వహించే ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేస్తాయి. ముందస్తు సమాచారాన్ని సేకరిస్తూ ఎక్కడైనా జూదం, పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందిన వెంటనే సంబంధిత ప్రాంతాలకు చేరుకొని ఆకస్మిక దాడులు నిర్వహిస్తాయి. జూదం నిర్వాహకులు, పాల్గొనే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాయి.

ఈ సందర్భంగా

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..!

కష్టపడకుండా తక్కువ సమయంలో అధిక మొత్తంలో డబ్బు సంపాదించాలనే అత్యాశతో జూదం (పేకాట)కు అలవాటుపడుతున్న కొందరు తమ జీవితాలను, కుటుంబాల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారని తెలిపారు. జూదంలో గెలిచి సులభంగా డబ్బు సంపాదించవచ్చనే భ్రమతో కష్టపడి సంపాదించిన సొమ్మును కోల్పోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, ఈ వ్యసనం కారణంగా కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తి కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. జూదం సంపాదనకు మార్గం కాదని, జీవితాలను చిన్నాభిన్నం చేసే వ్యసనమని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు. ముఖ్యంగా యువత క్షణికమైన ఆశలకు, అత్యాశకు లోనై జూదానికి బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. జూదం(పేకాట) కేసుల్లో పట్టుబడి కేసులు నమోదైతే అవి పోలీసు రికార్డుల్లో నమోదవుతాయని, భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు జరిగే పోలీసు వెరిఫికేషన్‌లో గత కేసుల వివరాలు పరిశీలనకు వచ్చే అవకాశం ఉందని, తద్వారా ఉద్యోగ అవకాశాలపై ప్రభావం పడవచ్చని హెచ్చరించారు. కేసుల దర్యాప్తులో చట్టప్రకారం వేలిముద్రలు సేకరించి పోలీసు రికార్డుల్లో భద్రపరిచే అవకాశం ఉంటుందని తెలిపారు. క్షణిక ఆనందం కోసం భవిష్యత్తును ఇబ్బందుల్లోకి నెట్టుకోవద్దని యువతకు సూచించారు. జిల్లాలో ఎక్కడైనా జూదం, పేకాట ఆడుతున్నా లేదా నిర్వహిస్తున్నా ఉపేక్షించేది లేదని, అటువంటి



కార్యకలాపాలపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో జూదం(పేకాట) నిర్వహిస్తున్నట్లు గుర్తించినా లేదా సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712686133 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.జూదం, పేకాట నిర్మూలనలో ప్రజలు కూడా భాగస్వాములై పోలీసులకు సహకరించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ కుటుంబాలకు, సమాజానికి మంచి భవిష్యత్తును అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జూదానికి దూరంగా ఉండండి.. కుటుంబాలను కాపాడుకోండి యువత బంగారు భవిష్యత్తును పదిలంగా ఉంచుకోండి.

జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు

కామారెడ్డి జిల్లా బృందం భాగస్వామ్యం
జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) గుజరాత్ రాష్ట్రంలోని ఏక్తా నగర్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్--2026 సందర్భంగా భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు, ఏక్తా దివస్ పరేడ్‌లో కామారెడ్డి జిల్లా నుంచి వెళ్లిన 19 మంది సభ్యుల బృందం పాల్గొని తిరిగి వచ్చింది. జాతీయ ఐక్యత, దేశ సమగ్రత, దేశభక్తి భావాలను చాటిచెప్పే ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి కార్యక్రమంలో జిల్లా బృందం భాగస్వామ్యం కావడం కామారెడ్డి జిల్లాకు గర్వకారణమని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం బృంద సభ్యులు జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి, ఈ అరుదైన అవకాశాన్ని కల్పించి, తమను ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ కి, జిల్లా ఎస్పీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..! దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన విశేష కృషి, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. జాతీయ ఐక్యతా భావాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో యువత, విద్యార్థులు, ప్రజలు భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. గుజరాత్‌లో నిర్వహించిన ఏక్తా దివస్ పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించి, వేడుకల్లో పాల్గొనడం ద్వారా దేశ వైవిధ్యం, ఐక్యత, సమగ్రతపై మరింత అవగాహన పెంపొందించుకునే గొప్ప అవకాశం లభించిందని తెలిపారు.కామారెడ్డి జిల్లా నుంచి మొత్తం 19 మంది సభ్యులతో కూడిన బృందం ఈ పర్యటనలో పాల్గొనగా, బృందానికి నోడల్ అధికారిగా రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. కృష్ణ గౌడ్ వ్యవహరించారు. పర్యటనలో బృంద సభ్యుల సమన్వయం, కార్యక్రమాల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించి, పర్యటన విజయవంతం కావడానికి కృషి చేసిన నోడల్ అధికారిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

బృంద సభ్యులు మాట్లాడుతూ.. గుజరాత్‌లో నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు, ఏక్తా దివస్ పరేడ్‌లో పాల్గొనడం తమ జీవితంలో మరిచిపోలేని మధురానుభూతిగా నిలిచిపోతుందని తెలిపారు. ఇంతటి ప్రతిష్టాత్మక జాతీయ



స్థాయి కార్యక్రమంలో పాల్గొనే అవకాశాన్ని కల్పించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా యంత్రాంగం అందించిన సహకారం, ప్రోత్సాహం తమకు ఎంతో ఉత్సాహాన్నిచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. కృష్ణ గౌడ్, బృంద సభ్యులు నరేందర్ రెడ్డి, రాజిరెడ్డి, ఎస్. సంతోష్, ఏక నితిన్ గౌడ్, రోహిత్, ప్రభాస్, సాధన, రజిత, బి. సూరజ్, లక్ష్మి, దీప, రాధ, సుబ్బారావు, నరేందర్, లింగారెడ్డి, రాంగోపాల్ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు శారీరక దృఢత్వంతో మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయి

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) జోనల్ స్థాయి క్రికెట్ పోటీలు, ఎంపిక ప్రక్రియలో పాల్గొననున్న కామారెడ్డి జిల్లా పోలీస్ క్రికెట్ జట్టు క్రీడాకారులకు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, క్రికెట్ జెర్సీలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. క్రీడలు క్రమశిక్షణ, పట్టుదల, శారీరక దృఢత్వం, మానసిక స్థిరత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విధి నిర్వహణలో నిరంతరం పని ఒత్తిడికి గురయ్యే పోలీసు సిబ్బందికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందించడంతో పాటు ఒత్తిడిని అధిగమించేందుకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు ఆకాంక్షించారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాలు, ధూమపానానికి దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉత్తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఎస్పీ సూచించారు.



జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక





అన్నారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) జాతీయ ఫుట్బాల్ టోర్నమెంట్ పోటీలో అన్నారం ఆణిముత్యం విద్యార్థిని ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా అక్టోబర్26 నుండి 30 వరకు మేడ్చల్ జిల్లాలోని సన్నవర్ వేదిక్ స్కూల్లో నిర్వహించిన 70 వ ఎస్ జి ఎఫ్ అండర్ 14 గర్ల్స్ విభాగం రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా టీం రెండో స్థానం రావడం జరిగింది. ఇందులో విద్యార్థిని టి.వైష్ణవి ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయింది ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ లతా శ్రీనివాస్, ఉప సర్పంచ్ దయానంద్, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థిని అభినందించారు. జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలు జార్ఖండ్ లోని రాంచి లో డిసెంబర్ 11 నుండి 15 వరకు జరిగే పోటీలలో తెలంగాణ జట్టు నుండి పాల్గొనడం జరుగుతుంది.అని వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రయ్య తెలపడం జరిగింది.

భవానీపేట గ్రామంలో నట్టల నివారణ కార్యక్రమం



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 3 లింగంపేట మండలంలోని భవానీపేట గ్రామంలో మంగళవారం లేగదూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగంపేట పశువైద్యాధికారి డాక్టర్ హన జోనస్ మాట్లాడుతూ, పశువులకు సకాలంలో నట్టల నివారణ మందులు వేయించడం వల్ల వాటి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఎదుగుదల బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల సురేందర్, ఉపసర్పంచ్, ఆస్కుల సాయిలు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గోపాలమిత్ర ఎజాజ్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెండో విడత ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 3 లింగంపేట మండలంలోని భవానిపేట్ గ్రామంలో మంగళవారం రెండో విడత ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోశారు, ఈ సందర్భంగా లబ్ధిదారుడు గైనిపోశెట్టి మాట్లాడుతూ తనకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల సురేందర్ పంచాయతీ కార్యదర్శి స్రవంతి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ముగ్గు పోసిన గౌడ సంఘం



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 3 లింగంపేట మండలంలోని భవానిపేట గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ముగ్గు పోయడం జరిగింది, ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమి ఇచ్చిన మంగలి సత్యం కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు, వారి కుటుంబ సభ్యులపై శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

యువత భాగస్వామ్యం అభినందనీయం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి)జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం జిల్లాకు గర్వకారణం దేశ ఐక్యత, సమగ్రతపై అవగాహన పెంపొందించే కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం అభినందనీయం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గుజరాత్ రాష్ట్రంలోని ఏక్తా నగర్‌లో జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా నిర్వహించిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి వేడుకలు, ఏక్తా దివస్ పరేడ్‌లో కామారెడ్డి జిల్లా నుంచి వెళ్లిన 19 మంది సభ్యుల బృందం పాల్గొని తిరిగి వచ్చింది. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను బృంద సభ్యులు కలిసి, తమకు ఈ అరుదైన అవకాశం కల్పించినందుకు జిల్లా యంత్రాంగానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జాతీయ ఐక్యత, దేశభక్తి, సమైక్యతా భావాలను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాల్లో జిల్లా నుంచి ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, రైతులు పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. గుజరాత్‌లో నిర్వహించిన ఏక్తా దివస్ పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించి, అందులో భాగస్వాములు కావడం ద్వారా దేశ ఐక్యత, సమగ్రత, సాంస్కృతిక వైవిధ్యంపై మరింత అవగాహన పెంపొందించుకునే అవకాశం లభించిందన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశ సమైక్యత కోసం చేసిన కృషి, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇలాంటి జాతీయ స్థాయి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని బృంద సభ్యులకు సూచించారు. జిల్లా నుంచి మొత్తం 19 మంది సభ్యులతో కూడిన బృందం గుజరాత్ పర్యటనకు వెళ్లిందని, ఈ బృందానికి నోడల్ అధికారిగా రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. కృష్ణ గౌడ్ వ్యవహరించారని తెలిపారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు మాట్లాడుతూ, గుజరాత్‌లో ఏక్తా దివస్ పరేడ్‌ను ఘనంగా నిర్వహించడం, అందులో పాల్గొనే అవకాశం లభించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా పోలీసు అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా యంత్రాంగం అందించిన ప్రోత్సాహం, సహకారం మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు నరేందర్ రెడ్డి, రాజిరెడ్డి, ఎస్. సంతోష్, ఏక నితిన్ గౌడ్, రోహిత్, ప్రభాస్, సాధన, రజిత, బి. సూరజ్, లక్ష్మి, దీప, రాధ, సుబ్బారావు, నరేందర్, లింగారెడ్డి, రాంగోపాల్ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి)నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులకు అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ రాబోయే యాసంగి (రబీ) సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గడం, భూగర్భ జలాల మట్టం పడిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో సమావేశం మందిరంలో వ్యవసాయ, నీటిపారుదల, ఉద్యానవన తదితర సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో యాసంగి పంటల ప్రణాళిక, నీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగుపై కలెక్టర్ సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నీటి వనరులు పరిమితంగా ఉన్నందున అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో అధిక దిగుబడి, ఆదాయం పొందగలిగే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పెసర, మినుములు, కందులు వంటి పప్పుధాన్యాలు, సూర్యకాంతి, వేరుశనగ, నువ్వులు వంటి నూనెగింజలు, జొన్న, సజ్జ, మొక్కజొన్న వంటి చిరుధాన్యాలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలన్నారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు సరైన మార్గదర్శనం చేయాలని ఆదేశించారు. ప్రతి అధికారి రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఆయిల్‌పామ్, కూరగాయల వంటి ఉద్యానవన పంటల సాగుతో తక్కువ నీటిని వినియోగిస్తూ మెరుగైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులకు బిందు సేద్య పరికరాలు, విత్తనాలపై ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీలను అర్హత, నిబంధనల ప్రకారం అందేలా చూడాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. సాగుభూమి సంరక్షణకు సంబంధించి అమలు చేస్తున్న 'ఖేత్ బచావో అభియాన్'తో పాటు ఇతర ప్రభుత్వ పథకాలు, రాయితీల వివరాలను ప్రతి రైతుకు చేరవేయాలన్నారు. పశువులకు పశుగ్రాసం కొరత ఏర్పడకుండా పశుగ్రాస పంటల సాగును కూడా ప్రోత్సహించాలని సూచించారు. రైతు బీమా పరిహారం పొందడంలో రైతు కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తహసీల్దార్లు మరణ ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలను ఎలాంటి జాప్యం లేకుండా మంజూరు చేయాలని ఆదేశించారు.
నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల ఎంపిక చేసుకోవాలని, నీటి అవసరం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారిని జ్యోతి, గిరిజన శాఖ అధికారి సౌజన్య, డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి, ఆర్డీఓలు, తహసీల్దార్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఏడీఏలు, అధికారులు, అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ గుండెపోటుతో మృతి

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 3



లింగంపేట్ మండలంలోని పోతాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల లక్ష్మీనారాయణ (58) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఇంటి వద్ద గుండెపోటు రావడంతో కామారెడ్డికి తరలించి, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా భిక్కనూర్ టోల్ ప్లాజా సమీపంలో తుదిశ్వాస విడిచారు. ఇటీవలే లింగంపేట ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మృతికి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, పలువురు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లు కు మార్కౌట్



గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో ఇల్లు లేని నీరు పేదలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారము ఇల్లు మంజూరు చేయడం జరిగింది. పేదవారి సొంత ఇంటి కల సంవత్సరాల తరబడి అద్దె ఇళ్లలో, పూరి గుడిసెలలో ఉంటూ జీవం గడుపుతున్న లబ్ధిదారులను గుర్తించి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో ప్రభుత్వం ఆదుకుంటుందని ఇందులో భాగంగా రేష్మ బేగం అనే మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినందున గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ నవీన్,13 వ వార్డ్ మెంబర్ హరీష్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నామాల రవి ఆధ్వర్యంలో ఇల్లు కు ముగ్గు వేయడం జరిగింది. పేదలకు సొంతింటి కల నెరవేరిందని మదన్ మోహన్ కు చాలా ధన్యవాదములు అని లబ్ధిదారులు రేష్మ బేగం తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు ఎనగుర్తి రాజనర్సు,జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు రవీందర్ గౌడ్, జిల్లా సెక్రెటరీ అమ్ముల పశుపతి, సొసైటీ డైరెక్టర్స్ రవి గౌడ్ , నర్సింలు, వార్డు సభ్యులు పిప్పరి లింబాద్రి, నాయకులు కాలభైరస్వామీ డైరెక్టర్ తూర్పు రాజు , తూర్పు నర్సయ్య , పిప్పరి గణేష్, అద్నాన్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

బియ్యం వ్యాపార దుకాణాల్లో తనిఖీలు

రెండు కేసులు నమోదు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం: అదనపు కలెక్టర్ విక్టర్‌కామారెడ్డి పట్టణంలో బియ్యం ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని, ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశంలో జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, తూనికలు కొలతల శాఖ అధికారితో కలిసి పట్టణంలోని పలు హోల్‌సేల్, రిటైల్ బియ్యం వ్యాపార దుకాణాల్లో మంగళ వారం తనిఖీలు నిర్వహించారు.
ఈ తనిఖీల సందర్భంగా బియ్యం ప్యాకెట్లపై తయారీదారు చిరునామా, వినియోగదారుల సేవా కేంద్రం ఫోన్ నంబరు ముద్రించకపోవడాన్ని అధికారులు గుర్తించారు. నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి న్యాయ కొలతల శాస్త్రం (ప్యాకేజ్డ్ కమోడిటీస్) నిబంధనలు--2011లోని 6(1)(ఎ), 6(2) నిబంధనల ప్రకారం రెండు వ్యాపార సంస్థలపై కేసులు నమోదు చేశారు.

కేసులు నమోదైన వ్యాపార సంస్థలు:

1.జై సంతోషిమాత కిరాణా, సుభాష్ రోడ్, కామారెడ్డి. 2.లక్ష్మీ సాయి కిరాణా, జేపీఎన్ రోడ్, కామారెడ్డి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలోని హోల్‌సేల్, రిటైల్ బియ్యం వ్యాపారులు ప్రభుత్వం, సంబంధిత అధికారులు నిర్ణయించిన గరిష్ట ధరలకు మించి బియ్యం విక్రయించరాదని స్పష్టం చేశారు. నిర్ణీత ధరలను ఉల్లంఘించి అధిక ధరలకు బియ్యం విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు బియ్యం న్యాయమైన ధరలకు అందుబాటులో ఉండేలా వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, తనిఖీలకు వచ్చే అధికారులకు సహకరించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

కామారెడ్డి మున్సిపాలిటీపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణకు ఆదేశం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) నిర్దిష్ట గడువులోగా విచారణ నివేదిక సమర్పించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి మున్సిపాలిటీలో కొందరు కౌన్సిలర్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, మున్సిపల్ పాలనలో పలు అవకతవకలు జరుగుతున్నాయని ఇటీవల పలు దినపత్రికల్లో ప్రచురితమైన కథనాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్పందించారు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరిని ఆదేశించారు. ఈ విచారణలో భాగంగా మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం పరిధిలో చేపట్టిన టెండర్ల ప్రక్రియ, పారిశుద్ధ్య సిబ్బంది నియామకాలు, వారి హాజరు, వేతనాల చెల్లింపులు, సీసీ కెమెరాల ఏర్పాటు పనులు, వాటిలో ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యుల జోక్యంపై వచ్చిన ఆరోపణలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. అదేవిధంగా పట్టణ ప్రణాళికా విభాగం జారీ చేసిన నోటీసులు, వాటిపై తీసుకున్న తదుపరి చర్యలు, మున్సిపల్ కౌన్సిల్ నెలవారీ సమావేశాల నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల కోసం కొనుగోలు చేసిన ఇనుప సామగ్రి వినియోగం, అనంతరం వాటి విక్రయానికి సంబంధించిన వివరాలను విచారణలో పరిశీలించనున్నారు. మున్సిపల్ వాహనాల నెలవారీ ఇంధన వినియోగం, వ్యాపార అనుమతుల జారీ, ఇంటి పన్ను మదింపు ప్రక్రియ తదితర అంశాలపైనా సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించనున్నారు. ఆరోపణలు రుజువైతే బాధ్యులపై చర్యలు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అందించే సేవల్లో ఎలాంటి అవకతవకలు, అక్రమ వసూళ్లు జరిగినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. విచారణలో ఆరోపణలు రుజువైతే బాధ్యులైన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ సేవల కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, ప్రజలను బెదిరింపులకు గురిచేసినా సంబంధిత ఆధారాలతో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ఫిర్యాదులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కార్యాలయంలో లేదా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించవచ్చని తెలిపారు.
ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

భూ భారతి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి





జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) భూ భారతి దరఖాస్తులతో పాటు పునఃసర్వే, జీఓ 59, భూదాన్ భూములు, విజిలెన్స్ కేసులు, హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన అంశాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి పాత, కొత్త విధానాల్లో అందిన దరఖాస్తుల పరిష్కార పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.భూదాన్ భూములకు సంబంధించిన వివరాలను రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఫారం-1 నుంచి ఫారం-4 వరకు అవసరమైన వివరాలను భూ భారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.జీఓ 59 కింద అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, తదుపరి ప్రక్రియ కోసం నిర్దేశించిన రుసుమును బ్యాంకు చలానా ద్వారా చెల్లించేలా సంబంధిత దరఖాస్తుదారులకు డిమాండ్ నోటీసులు జారీ చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు.పునఃసర్వే పురోగతిని సమీక్షిస్తూ, ప్రతి రెవెన్యూ డివిజన్ అధికారి, తహసీల్దార్ రోజుకు కనీసం ఒక గ్రామాన్ని సందర్శించి పునఃసర్వే పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి బృందానికి రోజుకు కనీసం 30 ఎకరాల పునఃసర్వే పూర్తి చేసే లక్ష్యాన్ని నిర్దేశించినందున, లక్ష్యాలకు అనుగుణంగా పనులు జరిగేలా చూడాలన్నారు.ప్రభుత్వ అవసరాల కోసం సేకరించిన భూముల వివరాలను కూడా భూ భారతి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేసి, భూముల వివరాలను నవీకరించాలని ఆదేశించారు. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారులు తదితర అభివృద్ధి పనుల కోసం సేకరించిన భూముల వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలన్నారు.కామారెడ్డి జిల్లాకు సంబంధించిన హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న అన్ని కేసుల్లో నిర్ణీత గడువులోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. విజిలెన్స్ కేసులు, ఇతర పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్లక్ష్యం లేకుండా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వి.విక్టర్, సూపరింటెండెంట్ రషీద్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఎండిపోయిన వరి పంట ను సిపిఐ నాయకులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి)
కామారెడ్డి జిల్లా పల్వంచ మండలం ఇస్సాయి పేట గ్రామం లో పరిశీలించి పంట దెబ్బతిన్న రైతులతో మాట్లాడి జరిగిన నష్టం వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఎపశ్యపద్మ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, కామారెడ్డి జిల్లా కార్యదర్శి దశరథ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి దేవయ్య, తెలంగాణ రాష్ట్ర సంఘం నాయకులు కే .రాజం, జోహార్ కృష్ణమూర్తి, ఉప్పు రాజయ్య, నరసయ్య, తెలుగోళ్ళ ఎల్లవా, సి దేవయ్య, దాసరి కమల రమేష్ , గ్రామ రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశ్యపద్మ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎండిపోయిన పొలాలను నమోదు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు కామారెడ్డి జిల్లా ఇస్సాయి పేట గ్రామంలో ఎండిపోయిన పొలాలను చూడటానికి నమోదు చేసుకోవడానికి ఏ అధికారులు రాకపోవటం పట్ల రైతాంగం ఆందోళన చెందుతూ ఉంది. ఎండిపోయిన వరి పంటకు దగ్గర 30 వేల రూపాయలు ఇవ్వాలని, పత్తి పంటకు ఎకరాకి 50 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రబి అసలు పంట వేయటానికి వీలు లేని రైతులకు ఎకరాకు 20వేల రూపాయలు ఇవ్వాలని, నీటి వసతి ఉన్న చోటా రైతులు సాగు చేసే పంటలకు రైతు భరోసా ఇవ్వాలని, పంట రుణాలను రీ షెడ్యూల్ చేయాలని, మహిళా రైతులు సమ భావన సంఘాలలో తీసుకున్న రుణాలను వ్యవసాయానికి ఖర్చు పెట్టారు. ఈ రుణాలను కూడా రీషెడ్యూల్ చేయాలని, కౌలు రైతులను గుర్తించి వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్ లలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో నుండి ఫీజు వసూలు చేయటం ఆపాలని, వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని కల్పించి రోజుకు 700 రూపాయలు నేతను ఇవ్వాలని, ఎన్నికల ముందు పాలకులు ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి 12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.వలస కార్మికులకు పట్టణాలకు ఇతర ప్రాంతాలకు పని కోసం వెళ్ళి న వ్యవసాయ కార్మికులను, ఇతరత్ర పనులు చేసుకునే కష్టజీవులకు చిన్న సన్నకారు రైతులకు పని కల్పించడానికి వారి జీవనోపాధి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 వస్తువులను రేషన్ కార్డు ఉన్న అందరికీ సరఫరా చేయాలని, మార్కెట్లో ఆహార వస్తువులపై పెరుగుతున్న ధరలను నియంత్రించడానికి నికరమైన చర్యలు తీసుకోవాలని,ఎల్ నినో వల్ల ఏర్పడిన కరువు పరిస్థితులపై



మల్టీ డిస్ట్రే నరి కమిటీ ఉపసంఘానికి ఇచ్చిన రిపోర్టును బహటం చేయాలని డిమాండ్ చేశారు. ఏర్పడిన కరువును క్షేత్ర స్థాయిలో సర్వే చేసి కరువు మండలాలుగా జిల్లాలుగా ప్రకటించి సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఇచ్చిన పిలుపులో భాగంగా కలెక్టర్ ఆఫీస్ ముందు నవంబర్ 10 వ తారీఖున జరిగే ధర్నాని విజయవంతం చేయాలని కోరారు.

ఐడిబిఐ బ్యాంక్ రెండు రోజుల దేశవ్యాప్త సమ్మె



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) అధికారులు ఉద్యోగులు ఐడిబిఐ బ్యాంకు ప్రవేటికరణకు వ్యతిరేకంగా మంగళవారం, బుధవారం తలపెట్టిన రెండు రోజుల దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావంగా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలి. సికింద్రాబాద్ డివిజన్లోని ప్రతి ఒక్క శాఖ ఉద్యోగులందరూ ఈ లంచ్ అవర్ గేట్ నిరసన కార్యక్రమాలను చేపట్టాలి.అన్నారు కార్యక్రమంలో ఐస్ ప్రెసిడెంట్ నర్సింలు, నాగేశ్వరరావు, సునీల్ చైతన్య, శర్మ, తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామి కి సింధూర పూజ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03(ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి–రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలవబడుతున్న పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం ఘనంగా సింధూర పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తులు చెల్లించుకున్నారు అనంతరం భక్తులకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో ప్రభు రామచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్, వంశీ, సహాయకులు నాగరాజు, భరత్, శాంతారావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ



కామారెడ్డి రూరల్ నవంబర్ 3 ప్రజా జ్యోతి కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు గ్రామంలో ఈరోజు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేష్ గౌడ్, ఉపసర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం పత్రాల అందజేతతో గ్రామంలో ఆనందం వ్యక్తమైంది.

ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

గ్రామాల్లో ఇంకుడు గుంతలు, సోక్‌పిట్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలి
ఎంపీడీవో హెప్సీబా రాణి



కామారెడ్డి రూరల్ నవంబర్ 3 ప్రజా జ్యోతి కామారెడ్డి మండలం లింగాయపల్లి గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి కామారెడ్డి మండల ఎంపీడీవో హెప్సీబా రాణి ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజలకు పలు సూచనలు చేశారు.ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాల కొరత ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, సోక్‌పిట్లు నిర్మించుకోవాలని సూచించారు. వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు అవకాశం ఉంటుందని వివరించారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అలాగే బీబీజీ రామ్‌జీ పథకం కింద గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి పనులకు గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో హాజరై పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు. గ్రామ అభివృద్ధితో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజయ్య, ఉపసర్పంచ్ శిరీష, పంచాయతీ కార్యదర్శి నవనీత, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి మరో ముందడుగు

33 నూతన గ్రామ పంచాయతీ భవనాలకు రూ.6.60 కోట్లు మంజూరు

ఎల్లారెడ్డి, నవంబర్ –3(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ కృషి ఫలితంగా నియోజకవర్గ పరిధిలో 33 నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ప్రతి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ. 20 లక్షల చొప్పున మొత్తం రూ. 6.60 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం అవుతోంది. ఈ నూతన భవనాల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనా సౌకర్యాలు మరింత మెరుగుపడి, ప్రజలకు పంచాయతీ సేవలు మరింత చేరువ కానున్నాయని అన్నారు. తాడ్వాయి మండలంలో కృష్ణాజీవాడి, సంతాయిపేట, చిట్యాల, సదాశివనగర్ మండలంలో భూంపల్లి, యాచారం, వజ్జేపల్లి తండా, సజ్జా నాయక్ తండా, మార్కల్, రామారెడ్డి మండలంలో ఇస్సన్నపల్లి, కన్నాపూర్ తండా, నాగిరెడ్డిపేట మండలంలోని బంజారా తండా, మాతూర్, చిన్న ఆత్మకూర్, వాడి, గాంధారి మండలంలోని బ్రాహ్మణపల్లి, గాంధీవేట్ తండా, గుజ్రాల్ తండా, కైతీ తండా, మాధవపల్లి, మొండిసడక్ నర్సాపూర్, పరమళ్ల తండా, రాంపూర్ గడ్డ, తిమ్మాపూర్,ఎల్లారెడ్డి మండలంలోని సోమర్ పేట్, సబ్దల్ పూర్, అన్నాసాగర్, మౌలన్ ఖేడ్, కొకొండ, సోమర్యాగడ్ తండా, తిమ్మారెడ్డి తండా, హాజీపూర్ తండా, వెంకటాపూర్, బ్రాహ్మణపల్లి గ్రామీణ పరిపాలన బలోపేతానికి ఈ భవనాలు దోహదపడతాయని, ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ నిరంతరం కృషి చేస్తున్నారని స్థానిక నాయకులు తెలిపారు.

స్వయం సహాయక సంఘాల రుణాలపై శిక్షణ

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 3 లింగంపేట మండలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు వ్యక్తిగత రుణాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏపీఎం విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు వ్యక్తిగత వ్యాపారాలు నిర్వహించుకునేందుకు బ్యాంకుల ద్వారా రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం ఉందని తెలిపారు.మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.



పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. ముగ్గురు అరెస్ట్



రూ.3,200 నగదు, రెండు సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం

బాన్సువాడ, నవంబర్ 3 (ప్రజాజ్యోతి): బాన్సువాడ మండలం కొత్తబాది గ్రామ పరిధిలోని సంతోష్ నగర్ సమీపంలో పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించి ముగ్గురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నగదు, సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం సంతోష్ నగర్ సమీపంలోని బహిరంగ ప్రదేశంలో కొందరు వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో బాన్సువాడ పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న మాలోత్ చందర్, మేఘావత్ ప్రకాష్, దేవ్ సోత్ శ్రీహరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పేకాటకు సంబంధించిన రూ.3,200 నగదుతో పాటు రెండు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు సీఐ తుల శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడవద్దని పోలీసులు సూచించారు. పేకాటతో పాటు ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సీఐ తెలిపారు.

ఎలుగుబంటి సంచారం గ్రామస్తుల ఆందోళన

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 3 లింగంపేట మండలంలోని మెంగారం గ్రామ శివారులో దర్గా సమీపాన ఎల్లారెడ్డి– కామారెడ్డి ప్రధాన రహదారిపై ఎలుగుబంటిని చూసినట్లు గ్రామస్తులు తెలిపారు, ఎండ తీవ్రతకు అటవీ జంతువులు నీటి కోసం రహదారి దాటి చెరువుల వద్దకు వస్తున్నాయని సెక్షన్ ఆఫీసర్ భాస్కర్ పేర్కొన్నారు, అటవీ ప్రాంతం గుండా ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



హాజీపూర్ లో ఇంకుడు గుంతల తొట్ల తయారీ కేంద్రం ప్రారంభం



ఎల్లారెడ్డి, నవంబర్ –3(ప్రజా జ్యోతి)ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇంకుడు గుంతలకు సంబంధించిన తొట్ల తయారీ కేంద్రాన్ని మంగళవారం ఎంపీడీవో తాహెరా బేగం ప్రారంభించారు. హాజీపూర్ గ్రామ సంఘం పరిధిలోని వరలక్ష్మీ మహిళా సంఘం సభ్యురాలు నిరుడి గంగమణి బాలకిషన్ కు ఐకేపీ న్యూ ఎంటర్ ప్రైజెస్ ద్వారా యూనియన్ బ్యాంక్, లక్ష్మాపూర్ శాఖ నుండి రూ. 2 లక్షల రుణాన్ని ఇంకుడు గుంతల తొట్ల తయారీ యూనిట్ ఏర్పాటుకు మంజూరు చేయించడం జరిగింది. ఈ యూనిట్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఇంకుడు గుంతల నిర్మాణానికి ఈ తొట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కావలసినన్ని తొట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రామ్ నారాయణ గౌడ్, గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు మౌనిక, సీసీ సుజాత, రమేష్ గౌడ్, వీవోఏ సభ్యులు, ఉప సర్పంచ్ శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

మిడ్‌లైన్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి



ప్రజా జ్యోతి లింగంపేట్ నవంబర్ 3 లింగంపేట మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలపై పలు సూచనలు చేశారు. ఎఫ్ఎల్ఎన్ మిడ్‌లైన్ పరీక్షలకు విద్యార్థులను సమర్థవంతంగా సిద్ధం చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న గ్రాంట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో చదవడం, రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అలాగే ఇంగ్లీష్ బేసిక్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీవీ) వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శోభారాణి, మరియు జిల్లా టీం సభ్యులు లాల్ సింగ్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

క్యాసంపల్లిలో అభివృద్ధి పనులకు పెద్దపీట

మహిళా సంఘ భవనానికి స్లాబ్ పనులు ప్రారంభం
గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లు, ఇంకుడు గుంతలు, సోక్‌పిట్లను పరిశీలించిన
ఎంపీవో త్రివేద్

కామారెడ్డి రూరల్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు ఊపందుకుంటున్నాయి. గ్రామంలో మహిళా సంఘాలకు సొంత భవనం అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నిర్మిస్తున్న మహిళా సంఘ భవనానికి మంగళవారం స్లాబ్ పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ కొబ్బరికాయ కొట్టి స్లాబ్ పనులకు శ్రీకారం చుట్టారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.

గ్రామాభివృద్ధి పనులపై ఎంపీవో ప్రత్యేక పరిశీలన!

మహిళా సంఘ భవన నిర్మాణ కార్యక్రమం అనంతరం కామారెడ్డి మండల ఎంపీవో త్రివేద్ క్యాసంపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పంచాయతీ నిర్వహణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై



క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టారు.

ఇందిరమ్మ ఇళ్లు, ఇంకుడు గుంతలపై దృష్టి!

గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను స్వయంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు. అదేవిధంగా భూగర్భ జలాల సంరక్షణకు ఉపయోగపడే ఇంకుడు గుంతలు, మురుగునీటి నిర్వహణకు చేపడుతున్న సోక్‌పిట్ల నిర్మాణాలను తనిఖీ చేశారు. గ్రామంలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని పరిశీలిస్తూ వాటి వివరాలను తెలుసుకున్నారు.
గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ,



నీటి సంరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించడం ప్రాధాన్యత సంతరించుకుంది. మహిళా సంఘ భవన నిర్మాణంతో పాటు గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న బీటీ రోడ్డు పనులను కృషి చేయాలి

పంచాయతీరాజ్ ఇంజనీర్ చిఫ్ ని కలిసి ఎమ్మెల్యే మదన్ మోహన్



ఎల్లారెడ్డి, నవంబర్ -3(ప్రజా జ్యోతి)ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత నాలుగు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బీటీ రోడ్డు పనులకు కృషి చేయాలని మంగళవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ జగదీశ్వర్ ను వినతిపత్రం అందజేశారు. సీఆర్ఆర్, ఎంఆర్ఆర్ నిధుల ద్వారా చేపట్టాల్సిన రోడ్ల పనులపై చర్చించారు. నిధులు మంజూరై, కాంట్రాక్టర్లు అగ్రిమెంట్లు చేసుకుని 4-5 సంవత్సరాలు గడుస్తున్నా పనులు ప్రారంభించకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల గ్రామీణ ప్రజలు, రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దృష్టికి తీసుకెళ్లారు.
పనులు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్ల అగ్రిమెంట్లను రద్దు చేసి వెంటనే రీ-టెండరింగ్ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నాగిరెడ్డిపేట మండలం గొల్లలింగాల, రాఘవపల్లి, ఎర్రారం, ఆత్మకూరు, బొల్లారం మీదుగా జప్తి జానకంపల్లి రోడ్డు, తాండూర్ నుంచి మసానిపల్లి రోడ్డు, వాడి మీదుగా చినూర్ రోడ్డు. సదాశివనగర్ మండలంలో ఉత్నూర్ నుంచి తుక్కోజివాడి మీదుగా భూంపల్లి రోడ్డు, ఎన్ హెచ్ -44 నుంచి ధర్మారావుపేట మీదుగా అమర్లబండ రోడ్డు. ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల మీదుగా తిమ్మారెడ్డి రోడ్డు. గాంధారి మండలంలోని గాంధారి - చాడ్మల్ తండా మీదుగా పిస్కుల్ గుట్ట తండా, పెద్ద గుజ్జుల్ తండా, చిన్న గుజ్జుల్ తండా, లోంక తండా, దాపు తండా, బీర్మల్ తండా వరకు రోడ్డు.
వీటితో పాటు నియోజకవర్గంలోని ఇతర ముఖ్యమైన రోడ్లను కూడా త్వరితగతిన చేపట్టాలని కోరారు.ఎమ్మెల్యే వినతిపై సానుకూలంగా స్పందించిన పంచాయతీరాజ్ ఇంజనీర్ చీఫ్ జగదీశ్వర్, పెండింగ్ పనుల అంశాన్ని పరిశీలించి త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కల్తీ ఆయిల్ పై అధికారులకు అమిత ప్రేమ ఎందుకో..?

ఉమ్మడి జిల్లా కేంద్రంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ లు ఉన్నారా..?
చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడ..?
తనిఖీలు శూన్యం కాలయాపన
లూజ్ ఆయిల్ విచ్చలవిడిగా అమ్మకం
శాంపిల్స్ తీసుకోవడంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు విఫలం..?
వరుస కథనాలతో స్పందించని ఫుడ్ సేఫ్టీ..!
జిల్లా పాలన అధికారి స్పందిస్తారా..?

కామారెడ్డి రూరల్ నవంబర్ 3 ప్రజా జ్యోతి ఉమ్మడి జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా యదేచ్ఛగా అమ్ముతున్న కల్తీ ఆయిల్ పై వరుస కథనాలు వస్తున్న పట్టించుకోని అధికారులు..? సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు జిల్లా కేంద్రంలో తనిఖీలు చేస్తున్నారా లేక కాలయాపన చేస్తున్నారా ప్రభుత్వాన్ని నిబంధనల ప్రకారం ఆయిల్ కంపెనీలపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు వారిపై అమితమైన ప్రేమ ఈ అధికారులకు ఎందుకో..?మార్కెట్లో లభ్యమవుతున్న పల్లి ఆయిల్ సుమారు 150 నుండి 170 వరకు అమ్ముతున్న వైనం.. వాస్తవంగా ఒక లీటర్ పల్లి నూనె తయారు కావాలి అంటే సుమారు మూడు కిలోల పల్లీలు గ్రైండింగ్ చేస్తే వచ్చేది కిలో ఆయిల్ అలాంటిది. మార్కెట్లో పల్లి కిలో 140 రూపాయలు సుమారు అలాంటిది. ఇదే రేటుకు కిలో ఆయిల్ ప్యాకెట్ అమ్ముతున్నప్పటికీ నిజమైన ఆయిల్ ఎలా తయారవుతుంది అనేదానిపై ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు..?ప్రజల ప్రాణాలకు ముప్పు వాకిలుతోందని డాక్టర్లు సూచిస్తున్న వైనం..? కల్తీ నూనెను వాడొద్దు ఆయిల్ తగ్గించండి ఆరోగ్యానికి మంచిది అని అంటున్నారు.ఉమ్మడి జిల్లా కేంద్రంలో ఉన్న ఆసుపత్రుల కు వస్తున్న రోగులకు ముఖ్య కారణం ఆయిల్ వాడకం తగ్గించండి డాక్టర్లు పదే పదే చెబుతున్నారు. వాస్తవానికి స్వచ్ఛమైన ఆయిల్ వల్ల కలిగే ప్రభావం మానవ శరీరానికి కలిగే ప్రమాదం చాలా తక్కువ. అదే కల్తీ ఆయిల్ మరియు లూజ్ ఆయిల్ వాడకం వలన నాడీ వ్యవస్థ దెబ్బ తినడం, మతిమరుపు మందగించడం, పెరాలసిస్ రావడం, నరాల బలహీనత శరీరానికి అస్వస్థత కలిగే రకరకాల వ్యాధులు సంక్రమిస్తున్నాయని డాక్టర్లు చెప్పకనే చెబుతున్నారు. ఈ కల్తీ ఆయిల్ అదేవిధంగా కల్తీ బాబులు చేస్తున్న ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలు గా కొనసాగుతున్న వైనం. ఇకనైనా సంబంధిత జిల్లా పాలనాధికారి స్పందిస్తారని మేధావి వర్గం భావిస్తుంది.



బోధన్ మండలం ఎరాజ్‌పల్లి గ్రామంలో భూ భారతి రీ సర్వేపై గ్రామసభ



బోధన్ మండలంలోని ఎరాజ్‌పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి రీ సర్వే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో బోధన్ ఆర్డీఓ శ్రీమతి యం. విజయకుమారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు రైతులకు భూ భారతి రీ సర్వే కార్యక్రమం అమలు విధానం, శాటిలైట్ సర్వే ప్రక్రియ, అధునాతన క్వార్జ్ రోవర్ సర్వే ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు.అలాగే భూముల సర్వే ఏ విధంగా నిర్వహిస్తారు, సర్వే పూర్తయిన అనంతరం భూ రికార్డుల్లో వివరాలు ఎలా నమోదు చేస్తారు, రైతులు తమ అభ్యంతరాలు, అభ్యర్థనలు ఎలా తెలియజేయాలి అనే అంశాలపై భూ భారతి చట్టంలో పొందుపరిచిన నిబంధనల ప్రకారం అవగాహన కల్పించారు.భూ రికార్డుల్లో పారదర్శకత, భూముల హద్దుల నిర్ధారణ, రైతులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా రీ సర్వే ప్రక్రియపై అధికారులు రైతులకు వివరించారు.ఈ యొక్క కార్యక్రమంలో బోధన ఆర్డీఓ విజయకుమారితో పాటు ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, బోధన్ తహశీల్దార్, బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ డీఐఓలు, గ్రామ సర్పంచ్, పీఏసీఎస్ చైర్మన్, ఉప సర్పంచ్, మండల సర్వేయర్, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, గ్రామ పెద్దలు, రైతులు, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాసంపల్లిలో ఇందిరమ్మ ఇళ్లపై విద్యుత్ వైర్ల ముప్పు

ఇళ్లపై నుంచే వెళ్తున్న విద్యుత్ తీగలు.. బిక్కుబిక్కుమంటున్న లబ్ధిదారులు
ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోని విద్యుత్ అధికారులు
సమస్య పరిష్కరించకుంటే జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయిస్తాం..
బాధిత గ్రామస్తుల హెచ్చరిక

కామారెడ్డి రూరల్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి విద్యుత్ వైర్లు అడ్డంకిగా మారుతున్నాయి. కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లపై నుంచే విద్యుత్ తీగలు వెళ్తుండటంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు ఎన్నో కష్టాలు పడి ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకుంటుంటే, మరోవైపు ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ వైర్లు తమకు ఆందోళన కలిగిస్తున్నాయని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం శూన్యం!

గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ వైర్లను పక్కకు మార్చాలని బాధితులు పలుమార్లు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజల భద్రతకు సంబంధించిన కీలక సమస్యను అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ వైర్లు ఇళ్లకు దగ్గరగా ఉండటంతో కుటుంబ సభ్యులు, ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో ఎప్పుడూ ఆందోళన చెందాల్సి వస్తోందని బాధితులు చెబుతున్నారు.

ప్రమాదం జరిగే వరకు ఎదురుచూస్తారా?

ఇళ్లపై నుంచి విద్యుత్ వైర్లు వెళ్తుండటం వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయి కుటుంబాలు నివసించే సమయంలో విద్యుత్ తీగల సమస్య మరింత ఇబ్బందికరంగా మారుతుందని పేర్కొంటున్నారు. సమస్యను ముందుగానే గుర్తించి పరిష్కరించాల్సిన విద్యుత్ శాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదని నిలదీస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత హడావుడి చేయడం కంటే ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం!

ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ వైర్లను పరిశీలించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టి విద్యుత్ తీగలను సురక్షితంగా మార్చాలని కోరుతున్నారు. అధికారులు స్పందించకపోతే ఇక జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యను వివరించి అధికారికంగా ఫిర్యాదు చేస్తామని బాధిత కుటుంబాలు స్పష్టం చేస్తున్నాయి. పేదలకు ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయడం ఎంత ముఖ్యమో, ఆ ఇళ్లలో వారు ఎలాంటి భయం లేకుండా



సురక్షితంగా నివసించేలా చూడటం కూడా అంతే ముఖ్యమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి క్యాసంపల్లి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల విద్యుత్ వైర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

కళాశాల విద్యార్థికి అభినందన సభ, శాలువతో సన్మానం





మోర్తాడ్,3 నవంబర్(ప్రజాజ్యోతి):యువ అపదమిత్రా 7 రోజుల ప్రత్యేకశిక్షణను డిచ్పల్లి 7వ, బెటాలియన్ లో విజయవంతంగా తీసుకున్న మోర్తాడ్ డిగ్రీ కళాశాల జాతీయసేవ పథకం(NSS) వాలింటీర్ ఖ. ఆదిత్యను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.పెద్దన్న అభినందించారు. ప్రకృతి వైపరిత్యాలు వచ్చినప్పుడు ఎలా స్పందించాలి అనే అంశముపై మాకళాశాల విద్యార్థి శిక్షణ తీసుకోవడం ఎంతో గర్వకారణమని తెలిపారు. వాలెంటీర్లు అందరికి నేర్పించడము జరుగుతుందని తెలియజేసారు . ఈ సందర్భంగా నిర్వహించిన అబినందన సభలో ఆదిత్య కు శాలువతో సన్మానించి, సర్టిఫికేట్, మెమెంటో ప్రదానము చేశారు. ప్రిన్సిపాల్టీ పెద్దన్న మాట్లాడుతూ మోర్తాడ్ కళాశాలలో తృతీయ సంవత్సరం బీకాం చేస్తున్న విద్యార్థి ఆదిత్య ఈ ప్రాంతంలో వైపరీత్యాలు కలిగినప్పుడు ఎంతో అవసరమని అన్నారు. శిక్షణలో భాగంగా మొదటి రోజు సి పి ఆర్, బిఎల్ఎస్, రెండవ రోజు కరెంట్ షాక్ ,మూడవరోజు ప్రయోగాలు సి పి ఆర్, నాలుగో రోజు హరితహారం, ఐదవ రోజు బోటింగ్, ఆరవ రోజు రూపింగ్ ఏడవ రోజు ముగింపు సంస్మృతి, ఈ కార్యక్రమములో కళాశాల వైస్ప్రిన్సిపల్ ణతీ. మర్రిపల్లి భూపతి, ఐక్యూ ఏ సి కో ఆర్డినేటర్ ణతీ.ఖ. దశరథ, సీనియర్ అధ్యాపకులు చీ. రాజయ్య, ణతీ.ు. రవిందర్ విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

గుత్ప ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ డిమాండ్

ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 3ఇందల్వాయి: గుత్ప ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జక్రాన్‌పల్లి నుంచి గుత్ప ఎత్తిపోతల పథకం పూర్తిచేసి రైతులకు నీరు అందించాలనే డిమాండ్‌తో ఆయన చేపట్టిన పాదయాత్రలో ఇందల్వాయి మండల బీజేపీ ఇన్‌చార్జి అధ్యక్షుడు జిల్లెల్ల శ్రీనివాస్, నాయుడు రాజన్న, నల్లవెల్లి సర్పంచ్ మహేష్, మహేందర్ రాజన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా కులాచారి దినేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. గుత్ప ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్న ప్రభుత్వానికి ప్రజల సమస్యలు పట్టడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి గుత్ప ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.



ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాల పెంపుదలకు కృషి చేయాలి

కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 3: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందిస్తూ,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని బాల్కొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. బాల్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ ఆధ్వర్యంలో బాల్కొండ,ముప్కాల్ మండలాలకు చెందిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కాంప్లెక్స్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థులకు మిడ్‌లైన్ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో ఏ విధంగా నిర్వహించాలి,డెమో యాప్‌ను ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై ఉపాధ్యాయులకు క్షుణ్ణంగా శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా మిడ్‌లైన్ పరీక్షల మార్కులను






ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేయాలి అనే అంశంపై ఉపాధ్యాయులతో ప్రాక్టికల్‌గా మార్కుల ఎంట్రీ చేయించి అవగాహన కల్పించారు.అలాగే పరక్ దీక్ష కార్యక్రమాల అమలు,ఆంగ్ల భాషా నైపుణ్యాల అభివృద్ధి, ఇంగ్లీష్ స్పీకింగ్ వంటి ముఖ్యమైన అంశాలపై సమగ్ర శిక్షణ అందించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు సాయిలు, రామకృష్ణ,నటరాజ్, రాజకుమార్ ఉపాధ్యాయులకు వివిధ అంశాలపై మార్గదర్శనం చేసి,ఆచరణాత్మక శిక్షణ అందించారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు నూతన బోధనా పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచాలని, ప్రతి విద్యార్థి విద్యా పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

పాలెం గ్రామంలో పారిశుద్ధ్యం కరువు





అపరిశుభ్రతతో ప్రజల అవస్థలు -- పట్టించుకోని అధికారులు

మోర్తాడ్,3 నవంబర్ (ప్రజాజ్యోతి)మండలంలోని పాలెం గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా లోపించిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పలు వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయి, మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. దీంతో దుర్వాసన వెదజల్లుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించకపోవడంతో దోమలు పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, చెత్తను తొలగించి మురుగు కాలువలను శుభ్రం చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు ఇప్పటికైనా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బాలుడి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

పోక్సో కోర్టు సంచలన తీర్పు

బాల్కొండ,(ప్రజా జ్యోతి) నవంబర్ 3: బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 సంవత్సరంలో నమోదైన బాలుడి అదృశ్యం,హత్య మరియు పోక్సో కేసులో నిందితుడికి గౌరవనీయ న్యాయస్థానం జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెలువరించింది.

కేసు వివరాలు:

తేదీ 12-09-2024న చిట్టాపూర్ గ్రామానికి చెందిన మహిళ తన 12 సంవత్సరాల చిన్న కుమారుడు కనిపించడం లేదని బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ప్రకారం, 11-09-2024న సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో బండి నరేందర్ అనే వ్యక్తి ఆమె ఇంటికి వచ్చి,గణేష్ విగ్రహాలు చూపిస్తానని చెప్పి ఆమె చిన్న కుమారుడిని తన ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లాడు.కొంత సమయం తర్వాత బాలుడు ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు నరేందర్‌ను ఫోన్‌లో సంప్రదించగా, చిట్టాపూర్ గ్రామంలోని కుమ్మరి సంఘం గణేష్ విగ్రహం వద్ద బాలుడిని వదిలివచ్చానని తెలిపాడు. అయితే,అక్కడ మరియు పరిసర ప్రాంతాల్లో వెతికినా బాలుడు కనిపించలేదు.ఈ ఘటనపై బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 108/2024గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు బండి నరేంద్ర అలియాస్ నరేందర్, తండ్రి నర్సయ్య, వయస్సు 24 సంవత్సరాలు, వృత్తి గొర్రెల కాపరి,నివాసం పోచమ్మగల్లీ,బాల్కొండ గ్రామం,పై నేరానికి పాల్పడినట్లు సాక్ష్యాధారాల ద్వారా నిరూపించబడింది.

న్యాయస్థానం తీర్పు:

ఈ కేసులో సెషన్స్ కేసు నంబర్ 86/2024లో 03-11-2026 తేదీన నిజామాబాద్‌లోనిపోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీ డి. దుర్గాప్రసాద్ గారు బహిరంగ న్యాయస్థానంలో తీర్పు వెల్లడించారు.

నిందితుడు బండి నరేంద్రపై నేరం రుజువు కావడంతో:

1. దీనీ సెక్షన్ 103(1) ప్రకారం: జీవిత ఖైదు మరియు రూ.10,000 జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జైలు శిక్ష.
2. దీనీ సెక్షన్ 238 ప్రకారం: ఏడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000 జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించారు.

కేసులో కృషి చేసిన అధికారులు:

ప్రభుత్వం తరఫున పోక్సో కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ జి. నరసింహారెడ్డి వాదనలు వినిపించారు.ఈ కేసులో FIR నమోదు చేసిన అధికారి బి.నరేష్ కాగా, కేసు దర్యాప్తు నిర్వహించి నిందితుడిపై ఛార్జిషీట్ దాఖలు చేసిన అధికారి అప్పటి ఆర్మూర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీధర్ రెడ్డి కేసు విచారణలో సమన్వయం చేసిన ఆర్మూర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జాన్ రెడ్డి,కోర్టు లైజన్ అధికారి టి.గోవింద్ మరియు బాల్కొండ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ ఆర్.సాయికుమార్, మరియు కానిస్టేబుల్స్ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి,న్యాయస్థానంలో సాక్ష్యాధారాలను సమర్పించడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రభుత్వ న్యాయవాదినిఉన్నతాధికారులు అభినందించారు. బాలలపై నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

బోధన్ డిపో ఏరియాలోని ఆర్టీసీలో ప్రయాణికులకు సమాచారం కొరకు ఫోన్ చేయగలరు.

కోటగిరి, నవంబర్ 3, ప్రజా జ్యోతి. బోధన్ డిపో ఏరియాలోని ఆర్టీసీ ప్రజలకు డిపో మేనేజర్ బి విశ్వనాథ్ మంగళవారం ఆర్టీసీలో ప్రయాణం చేసే ప్రజలకు ఈ నెంబర్కు 09849500725. ఫోన్ చేసి సమాచారాన్ని తెలుసుకోవాలని ఆయన ఒక ప్రకటనలు తెలిపారు. సమస్త బోధన్ పట్టణ ప్రయాణికులకు మరియు పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఆర్టీసీలో ప్రయాణం చేయుటకు కావలసిన సమాచారాన్ని తెలుసుకొనుటకు పైన తెలుపబడిన నంబర్ కు ఫోన్ చేసి పూర్తి సమాచారంను తెలుసుకోగలరు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని ఆర్టీసీలో ప్రయాణించగలరని ఆర్టీసీకి సహకరించగలరని కోరుతున్నాం. ఈ నంబర్ ఉదయం 5:00 గంటల నుండి సాయంత్రం 10:00 గంటల వరకు అందుబాటులో ఉంటుంది కాబట్టి ఇట్టి సదవకాశాన్ని బోధన్ డిపో ఏరియాలోని ఆర్టీసీలో ప్రయాణించే ప్రజలు వినియోగించుకోగలరనీ బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపారు.



పలు పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

తెలంగాణ మోడల్ స్కూల్స్ ఔట్‌సోర్సింగ్ పోస్టులు

మొత్తం: 04 పోస్టులు

పోస్టు	ఖాళీలు	అర్హత	జీతం
ఆర్ట్ టీచర్	01	అప్లైడ్ ఆర్ట్, పెయింటింగ్, స్కల్ప్చర్, కమర్షియల్ ఆర్ట్స్, ప్రింట్ మేకింగ్ & యానిమేషన్‌లో MFA/BFA	₹22,750/-
యోగ టీచర్	01	గ్రాడ్యుయేషన్ & యోగాలో డిప్లొమా/డిగ్రీ / యోగా స్పెషలైజేషన్‌తో B.P.Ed.	₹22,750/-
కంప్యూటర్ టీచర్	01	కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ లేదా బ్యాచిలర్స్ డిగ్రీ, B.Tech/ B.E/ MCA/ BCA/ B.Sc. కంప్యూటర్స్ / B.Com. (కంప్యూటర్స్)	₹22,750/-
లైబ్రేరియన్	01	లైబ్రరీ సైన్స్ / లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో మాస్టర్స్ లేదా బ్యాచిలర్స్ డిగ్రీ (BLib.Sc / B.Lib.Sc.)	₹19,500/-
మొత్తం	04		
వయోపరిమితి	21 - 44 సంవత్సరాలు		

బాల్కొండ,(ప్రజా జ్యోతి) నవంబర్ 3:బాల్కొండ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ పేర్కొన్నారు.ఆర్ట్ టీచర్, యోగా టీచర్,కంప్యూటర్ టీచర్,లైబ్రేరియన్ పోస్టులు ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన ఖాళీగా ఉన్నాయని, సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ లేదా మరియు పీజీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం మరియు అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను పాఠశాల సమయంలో ఈనెల ఆరవ తేదీలోగా దరఖాస్తు ఫారం, నకలు ధ్రువపత్రాలతో నేరుగా ప్రిన్సిపాల్ కి సమర్పించాలని కోరారు. ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఉంటాయని తెలిపారు. ఇతర వివరాలకు పాఠశాల సమయంలో ప్రిన్సిపాల్ని సంప్రదించాలన్నారు.

కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మరు





బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్

మోర్తాడ్,నవంబర్03(ప్రజాజ్యోతి): నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం బీజేపీ మండల అధ్యక్షుల సమావేశం రామన్నపేట్ గ్రామంలో మంగళవారం నిర్వహించారు. వేల్పూర్ మండల అధ్యక్షుడు, రామన్నపేట్ సర్పంచ్ బేల్దారి నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. మృతులు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు, రెండు చోట్ల ఓట్లు కలిగి ఉన్నవారి పేర్లను నిబంధనల ప్రకారం సరిచేస్తుంటే ఓటు చోరీ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. చొరబాటు దారుల అక్రమ ఓట్ల తొలగింపును కూడా కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు విశ్వాసం ఉందని, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా బీజేపీని ప్రజల నుంచి దూరం చేయలేదన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బాల్కొండ మండల అధ్యక్షుడు అంబటి నవీన్, కమ్మర్‌పల్లి మండల అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, మోర్తాడ్ మండల అధ్యక్షుడు శివానంద్‌రెడ్డి, ముప్కాల్ మండల అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, ఏర్గట్ల మండల నాయకుడు గంగారెడ్డి, మెండోరా మండల అధ్యక్షుడు ముత్యం రెడ్డి పాల్గొన్నారు.

రిసోనెన్స్ కాలేజీకి ఎలాంటి అనుమతులు లేవు

అందులో చేరి విద్యార్థులు మోసపోవద్దు

డిఐఈవో రవికుమార్

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) : నిజామాబాద్ పట్టణంలో రిసోనెన్స్ అకాడమీ పేరుతో వచ్చే 2027-28 జూనియర్ కళాశాలలో చేరాలని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలియజేశారు. రిసోనెన్స్ కళాశాల పేరిట ఇంటర్ బోర్డు నుంచి ఎలాంటి అనుమతులు లేవని అసలు రిసోనెన్స్ కి జిల్లాలో అనుమతే లేదని కావున విద్యార్థులు అందులో అడ్మిషన్ తీసుకొని విద్యా సంవత్సరాన్ని నష్టపోకుండా ఉండాలని కాలేజీలో చేరే ముందర కచ్చితంగా కాలేజీకి అనుమతి ఉందా లేదా అనేది విద్యార్థులు వారి తల్లిదండ్రులు తెలుసుకోవాలని ఆ తర్వాతనే విద్యార్థులని అడ్మిషన్ వేయాలని లేని పక్షంలో సంవత్సరం విద్యను నష్టపోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఎక్కడైనా రీజోనెన్స్ వాళ్లు విద్యార్థుల్ని మోసం చేసి అడ్మిషన్ తీసుకున్నట్టయితే తమ దృష్టికి తీసుకురావాలని వారిపైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రకటన చేశారు.

కోటగిరి గ్రామంలోపశువులకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ.



కోటగిరి, నవంబర్ 3, ప్రజా జ్యోతి. కోటగిరి మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బర్ల మధు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి సంక్షేమ, ఆరోగ్య పథకాలను పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువులకు క్రమం తప్పకుండా, సకాలంలో నట్టల మందులు వేయించడం వల్ల అవి వ్యాధుల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటాయని, తద్వారా పాల దిగుబడి గణనీయంగా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సాయి చందర్, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, పశువైద్య మైత్రి మిత్ర రాజేష్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి గ్రామము నుండి గోశాలలకు 1,100 గడ్డి మోపుల కట్టలు పంపిణీ.



కోటగిరి, నవంబర్ 3, ప్రజా జ్యోతి. కోటగిరి మండల కేంద్రంలో వల్లేపల్లి శ్రీనివాసరావు యువసేన ఆధ్వర్యంలో గోశాలలకు గడ్డిమోపుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్‌లోని నాగారం గోశాలకు 750 గడ్డి కట్టల మోపులను బోధన్‌లోని ఏకచక్రేశ్వర గోశాలకు 350 గడ్డిమోపులను వల్లేపల్లి శ్రీనివాసరావు పంపించడం జరిగింది. మొత్తం 1,100 గడ్డిమోపులను గోశాలలకు అందించి మూగజీవాల ఆకలి తీర్చేందుకు తన వంతు సహాయాన్ని అందించారు.గోమాతల సంరక్షణ, మూగజీవాల పట్ల ప్రేమ, సేవాభావంతో చేపట్టిన ఈ కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని పలువురు ఆకాంక్షించారు.

దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు

దూడల ఆరోగ్యంపై పాడి రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి: పశువైద్యాధికారి రాజ్యలక్ష్మి



ప్రజా జ్యోతి ఏర్గట్ల, నవంబర్ 03:పశువుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఏర్గట్ల మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన 52 దూడలకు నట్టల నివారణ మందులు ఉచితంగా వేశారు.ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పాడి రైతులు తమ దూడల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నిర్ణీత సమయంలో నట్టల నివారణ మందులు వేయించడం వల్ల దూడలు వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఎదుగుతాయని, వాటి ఎదుగుదలకు అవసరమైన రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని వివరించారు. పశుసంవర్ధక శాఖ చేపడుతున్న ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్ పి. నరేందర్, సిబ్బంది వి. పుష్ప, ప్రభాస్‌తో పాటు స్థానిక పాడి రైతులు పాల్గొన్నారు.

బ్రహ్మణకుంట చెరువు సరిహద్దులపై సర్వే

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) : నిజామాబాద్ నగరంలోని 11వ డివిజన్ లో గల బ్రహ్మణకుంట చెరువు శిఖం భూముల సరిహద్దులను గుర్తించేందుకు సర్వే నిర్వహించారు. బ్రహ్మణకుంట చెరువు శిఖం భాగంలో అక్రమంగా ప్లాట్ల దందా చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ, ఇరిగేషన్, ల్యాండ్ సర్వే అధికారులు సర్వే నిర్వహించారు. మంగళవారం నీటి పారుదల శాఖ ఏఈఈ సంతోష్ కుమార్, సర్వేయర్ స్వప్న, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. చెరువు మ్యాప్ లో ఉన్న ప్రకారం 31 ఎకరాల 11 గంటల భూమి ఉన్నంత వరకు సరిహద్దులను గుర్తించారు. సరిహద్దుల్లోనే కొందరు ప్లాట్లు చేసి రాళ్ళను పాతినట్లు





నిర్ధారించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ప్రకారం సర్వే చేయగా ఫుల్ ట్యాంక్ లెవల్ లో ఆక్రమణలు వస్తమేనని తేలింది. ఈ మేరకు అధికారులు సరిహద్దులను గుర్తించారు. ఎఫ్ టిఎల్ వరకు ఉన్న చెరువు శిఖం భూమిని గుర్తిస్తూ సరిహద్దులను నిర్ధారించారు. ప్రధానంగా చెరువు భూమి కబ్జా కాకుండా ఉండేందుకు గాను సరిహద్దులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. శిఖం భూమి వరకు ట్రెంచ్ మార్కు వేయలేదని అధికారుల ఆదేశాల మేరకు సర్వే నిర్వహించినట్లు తెలిపారు.

ఇందల్వాయి మండల్ ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం మహిళల కోసం ప్రారంభం




ఇందల్వాయి నవంబర్ 3(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో ఉమెన్ ఇన్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ కేంద్రాన్ని మఠం సర్పంచ్ మటముల సుజాత శేఖర్ గ్రామ కార్యదర్శి సంధ్యా ప్రారంభించారు ఈ శిక్షణ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన 30 మంది పాల్గొని శిక్షణ పొందనున్నారు శిక్షణ పొందిన తర్వాత మహిళలకు సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని 50 శాతం సబ్సిడీపై కుట్టుమిషన్లు అందజేస్తామన్నారు

ఆదర్శ పాఠశాల లో పలు పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

తెలంగాణ మోడల్ స్కూల్స్ ఔట్‌సోర్సింగ్ పోస్టులు			
మొత్తం: 04 పోస్టులు			
పోస్టు	ఖాళీలు	అర్హత	జీతం
ఆర్ట్ టీచర్	01	అప్లైడ్ ఆర్ట్, పెయింటింగ్, స్కల్ప్చర్, కమర్షియల్ ఆర్ట్స్, ప్రింట్ మేకింగ్ & యానిమేషన్‌లో MFA/BFA	₹22,750/-
యోగ టీచర్	01	గ్రాడ్యుయేషన్ & యోగాలో డిప్లొమా/డిగ్రీ / యోగా స్పెషలైజేషన్‌తో B.P.Ed.	₹22,750/-
కంప్యూటర్ టీచర్	01	కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ లేదా బ్యాచిలర్స్ డిగ్రీ, B.Tech/ B.E/ MCA/ BCA/ B.Sc. కంప్యూటర్స్ / B.Com. (కంప్యూటర్స్)	₹22,750/-
లైబ్రేరియన్	01	లైబ్రరీ సైన్స్ / లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో మాస్టర్స్ లేదా బ్యాచిలర్స్ డిగ్రీ (BLib.Sc / B.Lib.Sc.)	₹19,500/-
మొత్తం	04		
వయోపరిమితి	21 - 44 సంవత్సరాలు		

రెంజల్ ,(ప్రజా జ్యోతి) నవంబర్ 3:రెంజల్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ పురుషోత్తం పేర్కొన్నారు.ఆర్ట్ టీచర్, యోగా టీచర్,కంప్యూటర్ టీచర్,లైబ్రేరియన్ పోస్టులు ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన ఖాళీగా ఉన్నాయని, సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ లేదా మరియు పీజీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం మరియు అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను పాఠశాల సమయంలో ఈనెల ఆరవ తేదీలోగా దరఖాస్తు ఫారం, నకలు ధ్రువపత్రాలతో నేరుగా ప్రిన్సిపాల్ కి సమర్పించాలని కోరారు. ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఉంటాయని తెలిపారు. ఇతర వివరాలకు పాఠశాల సమయంలో ప్రిన్సిపాల్ని సంప్రదించాలన్నారు.

రియల్ ఎస్టేట్ అధ్యక్షులు నర్సాగౌడ్ అనారోగ్యానికి గురి




పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

సదాశివనగర్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) అనారోగ్యానికి గురి అయిన విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పలువురు నాయకులు పరమర్శించారు.గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై హైదరాబాదులో చికిత్స పొందుతూ ఇటీవల ఇంటికి చేరుకున్నా కామారెడ్డి జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ క్రెడ అధ్యక్షుడు నర్సాగౌడ్ ను పరామర్శించి ఆయనకు మనోధైర్యం నింపారు. పరామర్శించిన వారిలో సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు. కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కోత్తోల్ల గంగారం. కామారెడ్డి సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ శంకర్ గౌడ్ క్రెడా ప్రతినిధులు బాల్ రెడ్డి. యాదవ రెడ్డి. దాసు సంతోష్ రెడ్డి. రమేష్ గౌడ్. తో పాటు పరామర్శించారు.

విద్యార్థులకు పరీక్ష ఫీజులు మాఫీ చేయాలి





విద్యాసంస్థలు ఏడాది ఫీజులో సగం మాత్రమే వసూలు చేయాలి

ఉపసర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మూడ్ దయానంద్.

ప్రజాజ్యోతి,ఏర్గట్ల, నవంబర్ 03: ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని విద్యార్థులపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంటెక్ తదితర కోర్సుల పరీక్ష ఫీజులను ప్రభుత్వం పూర్తిగా మాఫీ చేసి, ఉచితంగా పరీక్షలు నిర్వహించాలని నిజామాబాద్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మూడ్ దయానంద్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల నుంచి పరీక్ష ఫీజులు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యాసంస్థల యాజమాన్యాలు కుల, వర్గ భేదాలు లేకుండా విద్యార్థుల వార్షిక ఫీజులో సగం మాత్రమే వసూలు చేయాలని కోరారు. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ, సంబంధిత విద్యా మండళ్ల అధికారులు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియాకు మూడ్ దయానంద్ వినతిపత్రం అందజేశారు.

దాశరథి స్ఫూర్తి కేంద్రంగా నిజామాబాద్ జైలు సందర్శన



బ్యారక్ నంబర్ 18ను సందర్శించిన సారంగపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

ప్రజాజ్యోతి, బాల్కొండప్రతినిధి తెలంగాణ వైతాళికుడు, మహాకవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి కారాగార శిక్ష అనుభవించిన చారిత్రక నిజామాబాద్ జైలును సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా దాశరథి జైలు జీవితం గడిపిన బ్యారక్ నంబర్ 18ను సందర్శించి ఆయన పోరాట స్ఫూర్తిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ.. కవి అంటే కేవలం కలం పట్టి కవితలు రాయడమే కాకుండా, ప్రజల కష్టాలపై స్పందించి వారి హక్కుల కోసం ఉద్యమించగలడని నిరూపించిన మహనీయుడు దాశరథి అని పేర్కొన్నారు. మరో ఉపాధ్యాయుడు డాక్టర్ సుంకర గంగాధర్ దాశరథి జీవిత విశేషాలు, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన పాత్రను విద్యార్థులకు వివరించారు. జైలు గదుల్లో దాశరథి అనుభవించిన కష్టాలు, నిర్బంధంలోనూ ఆయన కలం నుంచి జాలువారిన విప్లవ కవిత్వం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా 'నా తెలంగాణ కోటి రత్నాల వీణ' వంటి ప్రసిద్ధ కవితా పంక్తులను స్మరించుకుంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులు దాశరథి రచనలను పఠించారు. ఈ విద్యాయాత్ర ద్వారా తెలంగాణ చరిత్ర, అస్తిత్వం, స్వాతంత్ర్య పోరాటంలో కవులు, సాహితీవేత్తలు అందించిన సేవలు, త్యాగాల గురించి విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కలిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఘనపురం దేవేందర్, డాక్టర్ సుంకర గంగాధర్, కడారి లలిత, నిర్మలతో పాటు పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండల్ సిర్నపల్లి లో జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలు

ఇందల్వాయి నవంబర్ 3 (ప్రజా జ్యోతి)



ఇందల్వాయి మండల కేంద్రంలోని సిర్నాపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అండర్ 14 అండర్ 17 బాలబాలికల కబడ్డీ పోటీలు నిర్వహించారు ఈ ఎంపిక విధానంలో జోన్ పరిధిలోని వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు సుమారుగా 200మంది క్రీడాకారులు పాల్గొన్నారు ఇందులో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో నిర్వహించే కబడ్డీ పోటీల ఎస్ జి ఎఫ్ కబడ్డీ టోర్నమెంట్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయుడు వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ కుమార్ గారు తెలియజేశారు

కార్పొరేట్ కాలేజీ పేరుతో విద్యార్థులకు మోసం చేస్తున్న రిసోనెన్స్



రిసోనెన్స్ కాలేజీ ఎదుట ఎఐఎస్ఎఫ్ ధర్నా

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) : నగరంలోని సుభాష్ నగర్ లో గల రిసోనెన్స్ కోచింగ్ సెంటర్ ఎదుట ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం నాయక్ మాట్లాడుతూ రిసోనెన్స్ విద్యాసంస్థలకు నిజామాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ నుండి, జిల్లా విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతులు లేకపోయినా స్కూల్, కాలేజ్ అడ్మిషన్ నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారన్నారు. కానీ విద్యాశాఖ అధికారులు మాత్రం చోద్యం చేస్తున్నారని, వెంటనే విద్యాశాఖ అధికారు లు స్పందించి విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేయడం తప్పు దోప పట్టిస్తున్నటువంటి రిసోనెన్స్ విద్యాసంస్థల మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకపోతే మాత్రం భవిష్యత్తు కాలంలో ఆందోళన నిర్వహిస్తామని విద్యా శాఖ అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నగర నాయకులు కిషోర్, నిరాజ్,సన్ని, బాను,రాంచరణ్, దిలీప్, విష్ణు, టోకు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థిని ఎంపిక నర్మల సిత్నిక రెడ్డి



సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలకు చెందిన పాఠశాలకు చెందిన విద్యార్థినితెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (యస్. జి. యఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 04 నుండి 06 వరకు సిద్ధిపేట జిల్లా గజ్వేల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల ప్రాంగణం (గర్ల్స్ ఎడ్యుకేషనల్ హబ్)లో నిర్వహించనున్న 70వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి (అండర్-19) సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని నర్మల స్నితికా రెడ్డి ఎంపికైందని తెలుపుటకు సంతోషిస్తున్నాము. రాష్ట్ర స్థాయికి ఎంపికైన స్నితికా రెడ్డి ని మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అభినందించడమైనది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఆటల పైన ఆసక్తిని పెంచుకోవాలని, రాష్ట్రస్థాయి పోటీలలోనూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయులు అనికేత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు తహసిల్దార్ రవీందర్ రావు



సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలో నీ తహసిల్దార్ కార్యాలయంలో రైస్ మిల్లర్లు కిరాణా షాపు యాజమాన్లతో తహసీల్దార్ రవీందర్‌రావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బియ్యం ధరను స్పష్టంగా నిర్వహించారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బిపిటి / కేఎన్ఎం కిలో రు66, ఆర్ఎన్ఆర్/ తెలంగాణ సోనా రూ. 74, హెచ్ఎంటి/ జెఎస్ఆర్ రూ 79 మంచి విక్రయించరాదని తాసిల్దార్ రవీందర్‌రావు సూచించారు అధిక ధరలకు విక్రయిస్తే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

గడ్కోల్ గ్రామ రైతు వేదికలు సేంద్రియ వ్యవసాయ ఆరుతడి పంటలకు అవగాహన సదస్సు



సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని గడ్కోల్ రైతు వేదికలో కేతు బచావో కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి టి నర్సయ్య మాట్లాడుతూ మనం పండించే పంటలను రసాయనాలు కాకుండా సేంద్రియ పద్ధతిలోని ఘనజీవామృతం, జీవామృతం అలాంటి తయారు చేసిన సేంద్రియ ఎరువులను వాడితే పంట దిగుబడి బాగా వచ్చి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఉంటుందని ఆయన తెలిపారు కార్యక్రమం గడ్కోల్ ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి ఏవోఓ శ్రవణి , గ్రామస్తులు రైతులు గొల్ల రాజేశ్వర్, తలారి హేమంత్, నీరటి రాములు, డి సి గంగారెడ్డి, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

స్వయం ఉపాధికి ఊతంలేని రాజీవ్ యువ వికాసం







ప్రజా ప్రభుత్వంలో యువతకు పెద్దపీట..?

యువతకు రుణాలేవి..?

రాజీవ్ యువ వికాసం కోసం ఎదురుచూపులు..?

ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరాశ

6000 కోట్ల రుణాల మంజూరు ప్రక్రియ..!

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు పెద్దపీటగా గొప్పగా ఆదుకుంటామని రాజీవ్ యువ వికాస్ పథకం పేరుతో లబ్ధిదారులను ఎంపిక చేసి కోటీశ్వరులను చేస్తాం అనే సంకల్పంతో సరికొత్త ప్రణాళికతో పథకాన్ని గతంలో ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం రాజీవ్ యువవికాసం పథకం కింద యువతకు సబ్సిడీ రుణాలను అందించి ప్రోత్సహించే ఉద్దేశంతో గత సంవత్సరం 2025 సుమారు ఫిబ్రవరి, మార్చ్ లో ప్రజా ప్రభుత్వం సరికొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. పథకం కోసం రూ.6 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు వెల్లడించింది.

యువతకు పత్తాలేని రుణాలు..?

రాజీవ్ యువ వికాసం కోసం సుమారు ఏడాదిన్నరగా ఎదురుచూపులు రాష్ట్ర యువతకు రాజీవ్ యువ వికాస పథకం ద్వారా ప్రతి ఏటా సుమారు ఒక్కో నియోజవర్గం ద్వారా 5,000 మందికి ఉపాధి కల్పించే దిశగా ఈ పథకం కోసం రూ.6 వేల కోట్లు గతంలోని కేటాయిస్తున్నాం అని కాంగ్రెస్ సర్కార్ చేసిన ప్రకటనకు నిరుద్యోగులు గంపెడు ఎంతో ఆశతో మీ సేవల చుట్టూ తిరిగి దరఖాస్తు చేసుకున్న వైనం.

ఏడాదిన్నర దాటినా పథకం నోచుకోలేదు..?

గత సంవత్సరం 2025 జూన్ నెలలో రాష్ట్రావిర్భావ వేడుకల సందర్భంగా ఆ రుణాలను మంజూరు చేస్తామని ప్రభుత్వం ఎంతగానో ఆశలు పెట్టింది. తీరా ఈ సంవత్సరం జూన్ పూర్తవుతున్న కూడా ఏ ఒక్కరికీ పైసా కూడా సబ్సిడీ రూపంలో అందలేకపోయింది.

చేసుకున్న దరఖాస్తులు భద్రమేనా..?

ప్రభుత్వం నుండి సబ్సిడీ లభిస్తుందని గంపెడు ఆశతో నిరుద్యోగ యువత తమ ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం ఖర్చు చేసి కూడా సమయం కేటాయించి కార్యాలయంలో తమ ఆన్లైన్ ప్రకారం అందజేసి ఏడాదిన్నర దాటినా కూడా యువతీ యువకులు దరఖాస్తు చేసుకొన్న దరఖాస్తులు ఉన్నాయా? లేవా? అంతుచిక్కని పరిస్థితి నెలకొన్నది. రుణ సదుపాయాల కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16.23 లక్షల మంది నిరుద్యోగ యువతకు ప్రస్తుతం ఎదురుచూపులే మిగిలాయి.16.23 లక్షల మంది దరఖాస్తులురాజీవ్ యువవికాసం పథకం కింద యువతకు సబ్సిడీ రుణాలను ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం 2025 ఫిబ్రవరిలో ప్రకటించింది. పథకం కోసం రూ.6 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు వెల్లడించింది. ప్రతీ నియోజకవర్గంలో సుమారు 5,000 మంది యువతకు 2025 జూన్ 2 నుంచి 9వ తేదీ వరకు రుణాలను మంజూరు చేస్తామని చెప్పడం జరిగింది.ఈ పథకం కింద రుణాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 16,23,643 మంది యువతీ, యువకులు దరఖాస్తు చేసుకొన్నారు. ఇప్పటికీ ఒక్కరికీ కూడా ఏ ఒక్క రుణం కూడా మంజూరు కాలేదు.?

ఈ యొక్క పథకం....!

రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు 10నుంచి 30 శాతం వరకు సబ్సిడీ రుణాల కోసం 2025 ఏప్రిల్14 వరకు ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించింది.5 రకాల యూనిట్లుగా విభజన సబ్సిడీ రుణ మొత్తాన్ని 5 రకాల యూనిట్లుగా రాష్ట్ర ప్రభుత్వం విభజించింది. కేవలం రూ.50వేల యూనిట్ మాత్రమే వంద శాతం సబ్సిడీతో అందించనున్నట్టు తెలిపింది.ఆపైన అంటే రూ.1లక్ష యూనిట్లో రూ.90 వేలు ప్రభుత్వం వాటా సబ్సిడీ 10 వేలు దరఖాసుదారుని వాటా గా రుణం అందించాలి., రూ.2లక్షల యూనిట్లో రూ.1.60 లక్షలను ప్రభుత్వం అందిస్తే మిగతా రూ.40 వేలను బ్యాంకు షూరిటీగా లబ్ధిదారుల తరఫున రుణంగా అందించడం ముఖ్య ఉద్దేశం. రూ.3 లక్షల యూనిట్లో రూ.2.10 లక్షలను ప్రభుత్వం వాటా సబ్సిడీ మిగతా రూ.90 వేలను బ్యాంకు రుణంగా చూపించాలి.రూ.4 లక్షల యూనిట్లో రూ.2.80 లక్షలను ప్రభుత్వం, మిగతా రూ.1.20 లక్షలను బ్యాంకు లబ్ధిదారులు వాటాగా బ్యాంకులు ఒప్పుకోవాలి. అనే సదుద్దేశంతో రుణాలను యువతీ యువకులకు అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని పెద్ద దృక్పథంతో నిర్ణయించింది.

రుణాల పంపిణీ ఈ విధంగా..!

5 విడతల్లో మంజూరుకు లబ్ధిదారులను ఎంపిక చేసి 5 విడతల్లో రుణాలను మంజూరు చేస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. 2025 జూన్‌లో రూ.50 వేల నుంచి లక్ష యూనిట్‌ను 85,000 మందికి, జూలైలో రూ.1లక్ష–2లక్షల యూనిట్లను ఒక లక్ష మందికి, ఆగస్టులో రూ.2లక్షల–3లక్షల యూనిట్లను మరో లక్ష మందికి, సెప్టెంబర్‌లో రూ.2లక్షలు–4లక్షలు యూనిట్లను ఇంకో లక్ష మందికి, అక్టోబర్‌లో రూ.2లక్షల–4లక్షల యూనిట్లను 1,08,234 మందికి అందించడం జరుగుతుందని చెప్పడం జరిగింది.మొత్తంగా ఈ పథకం ద్వారా యువతీ యువకులకు ప్రభుత్వం ద్వారా 4,93,234 మందికి రూ.6,250.50 కోట్ల సబ్సిడీ రుణాలను అందనున్నాయి.అని పత్రికా ప్రకటనలు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం తెలపడం జరిగింది. ఆర్‌వైవీ పథకం కింద సుమారు 4,93,234 మందికి మాత్రమే రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అర్హుల ఎంపికకు 2025 ఫిబ్రవరిలోనే మార్గదర్శకాలను జారీ చేసినట్టు సమాచారం..? జనాభా దామాషా, క్యాటగిరీల వారీగా రిజర్వేషన్ల ఆధారితంగా అర్హుల నుండి సేకరించిన యూనిట్లకు గత సంవత్సరం 2025 మే 20లోగా అర్హులను మండలస్థాయి కమిటీలు ఎంపిక చేయాలి. అనే ఉద్దేశంతో తదుపరి ఆ జాబితాను ఆ జిల్లా కమిటీలు గత సంవత్సరం జూన్, జూలై, 31లోగా తుది జాబితాను సిద్ధం చేసి, ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో లబ్ధిదారులను ప్రకటించాలి. గత సంవత్సరం 2025 జూన్ 2 నుంచి 9వ తేదీ వరకు లబ్ధిదారులకు రుణాల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తామని ఆ రోజుల్లో రెండు నెలల ముందు నుంచే సర్కార్ యువతి యువకులకు గంపెడు ఆశలను పెట్టింది. ప్రొసీడింగ్ ఆర్డర్స్ సిద్ధం చేయాలని అధికారులకు ప్రేరేపించడం జరిగింది. ఇందులో కొందరు అప్పటి ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు యూనిట్ల మంజూరు విషయంలో ఉత్సాహం చూపించారు.?

ఇప్పటికీ అర్హుల జాబితా..?

లక్షలోపు రుణాలకే దిక్కులేదు

తొలుత రుణాల మంజూరు ప్రక్రియను చేపట్టిన హడావుడి చేసిన రాష్ట్ర ప్రభుత్వం కనీసం లక్షలోపు రుణాలను సైతం ఇప్పటికీ ఇవ్వలేకపోయింది. దరఖాస్తుదారుల్లో దాదాపు 70 శాతం మంది యువతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభ దశలోని మొండిచెయ్యి చూపింది.సబ్సిడీ రుణాల కోసం వచ్చిన 16,23,643 దరఖాస్తుల్లో దాదాపు 75 శాతానికి పైగా అప్లికేషన్ దరఖాస్తులు కేవలం 4 లక్షల లోపు యూనిట్లకే దరఖాస్తులు పెట్టుకొన్నట్టు అధికారిక గణాంకాలే వివరించాయి.కేవలం 3లక్షల యూనిట్లను మాత్రమే మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఈ యూనిట్లలో కోత విధించాలని ప్రభుత్వం, 50 వేల రూపాయల నుంచి ఒక లక్ష రూపా యల యూనిట్లకే ప్రాధాన్యం ఇవ్వాలని, తద్వారా ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు అందరూ ఉన్నాయని ప్రభుత్వానికి ఆలోచన గతంలో అందుకు అనుగుణంగా అధికారులకు మార్గదర్శకాలను జారీ చేసింది. యూనిట్లను మార్పు చేసేందుకు ఎంపీడీవోలకు అవకాశం కల్పించింది. ఎంపీడీవో లాగిన్ నుంచి యూనిట్లను మార్పు చేయొచ్చని తెలిపినప్పటికీ అప్లికేషన్ దరఖాస్తు ఫారం లను ఎడిట్ చేయలేకపోతున్నామని గతంలో కొందరు ఎంపీడీవోలు తెలిపారు? ఏది ఏమైనా రోజులు గడుస్తున్నా కొద్ది నిరుద్యోగుల ఆశలు నిర్వీర్యం అవుతున్న సందర్భంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తక్షణమే పకడ్బందీగా దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారునికి రుణాలు అందే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకొని అదేవిధంగా బ్యాంకర్లను ప్రోత్సహించి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల లబ్ధిదారులు కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఇష్టారాజ్యం?

కరీంనగర్ కలెక్టర్ ఛాంబర్ ఎదుట బాధిత దంపతుల బైఠాయింపు

అర్హులకు అన్యాయం.. అనర్హులకు అందలం

గ్రామ కమిటీ ఆగడాలపై ఆగ్రహం

కరీంనగర్ : పేదల సొంతింటి కలను నిజం చేయాల్సిన ఇందిరమ్మ ఇళ్ల పథకం క్షేత్రస్థాయిలో వివాదాలకు కేంద్రంగా మారుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అర్హులైన నిరుపేదలకు ఇళ్లు మంజూరు కాకపోగా, ఆర్థిక స్థోమత, భూములు ఉన్నవారికి ఇళ్లను కేటాయిస్తున్నారనే విమర్శలు ప్రభుత్వ పథకం అమలులో పారదర్శకతను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. గ్రామస్థాయి ఇందిరమ్మ కమిటీల నిర్ణయాలు పేదల పాలిట శాపంగా మారుతున్నాయంటూ బాధితులు ఆందోళనబాట పడుతుండగా, పేదల కోసం ప్రవేశపెట్టిన పథకంలో పేదలకే చోటు లేదా? అన్న ప్రశ్న ఇప్పుడు బాధితుల నుంచి వినిపిస్తోంది. ఇళ్ల కేటాయింపు తీరు గ్రామ కమిటీల సిఫార్సులు, పలుకుబడి, పైరవీలే ప్రామాణికంగా తీసుకుంటున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పథకం పేరుతో పేదలకు ఆశలు కల్పించి, చివరకు జాబితాల్లో మొండిచేయి చూపడమే ప్రభుత్వ పాలనలో పారదర్శకతకు నిదర్శనమా..? అని బాధితులు నిలదీస్తున్నారు. అయినా స్పందన లేకపోవటంతో, జిల్లా ఉన్నతాధికారి వద్దకే వచ్చి నిరసనలు చేపడుతున్నారు. ఇదే క్రమంలో సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామానికి చెందిన రావుల మమత, ఆమె భర్త అశోక్ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో తమకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ మంగళవారం కలెక్టర్ ఛాంబర్ ఎదుట బైఠాయించారు. గ్రామ కమిటీల ఏకపక్ష ధోరణి, అవినీతి, అక్రమాలు, ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న అన్యాయంపై నినాదాలు చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తాము అత్యంత నిరుపేద కుటుంబానికి చెందినవారమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద దరఖాస్తు చేసుకున్నామని మమత తెలిపారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైందని అధికారులు చెప్పగా, తమ పాత ఇంటిని సైతం తొలగించుకున్నామని, తీరా లబ్ధిదారుల జాబితాలో



పేరు లేకుండా పోయిందని వాపోయారు. అప్పటి నుంచి నివాసం లేకుండా నిరాశ్రయులుగా కాలం వెళ్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా విడుదలైన రెండో విడత జాబితాలోనూ తమకు చోటు దక్కకపోవడంతో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందన్నారు. మరోవైపు గ్రామంలో ఆర్థిక స్థోమత, భూములు ఉన్నవారికి ఇళ్లు కేటాయించారని, నిజమైన నిరుపేదలను మాత్రం పక్కన పెట్టారని ఆమె ఆరోపించారు. గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఈ విషయమై ప్రశ్నించగా 'మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి' అంటూ అవమానకరంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తనకు వైద్య ఖర్చులు భరించే స్తోమత కూడా లేదని, తలదాచుకునేందుకు గూడు లేక కుటుంబం తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని కన్నీటిపర్యంత మయ్యారు. గ్రామ ఇందిరమ్మ కమిటీని రద్దు చేసి ప్రత్యేక అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని, గ్రామంలో మంజూరైన ఇళ్ల జాబితాను పునఃపరిశీలించి అనర్హుల ఎంపికపై చర్యలు తీసుకోవాలని మమత దంపతులు వీరి సమస్య తెలుసుకునేందుకు వచ్చిన కలెక్టరేట్ కార్య నిర్వహణాధికారిని వేసుకున్నారు. కాగా, బాధితుల దరఖాస్తు పరిశీలించిన ఏవో సుధాకర్ ఇల్లు మంజూరీకి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత మండల అధికారులకు సూచించారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

బొంపల్లి గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

13,390 రూపాయలు,08 సెల్ ఫోన్లు,6 ద్విచక్ర వాహనాలు

8 మంది అరెస్ట్



సదాశివనగర్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామ శివారులో అక్రమంగా జూదం ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ప్రత్యేకంగా దాడి చేసి పేకాట ఆడుతున్న వారిని పట్టుకోవడం జరిగిందని ఎస్సై పుష్ప రాజ్. తెలిపారు. ఎస్సై పుష్పరాజ్. మాట్లాడుతూ ఈ దాడిలో 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

దాడిలో స్వాధీనం చేసుకున్న ఆస్తులు.....

నగదు రూ.13,390/- రూపాయలు సెల్‌ఫోన్లు 8 ద్విచక్ర వాహనాలు 6 అక్రమ జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తమ పరిసరాల్లో ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

బడిలో మద్యం తాగుతూ పట్టుబడ్డ హెడ్‌మాస్టర్

ఆసిఫాబాద్ : తిర్యాణి మండలం గంభీరావుపేట ఎంపీయూపీఎస్ పాఠశాలలో హెడ్‌మాస్టర్ శ్రీనివాస్ మద్యం సేవించి స్కూలుకు వస్తున్నాడని విద్యార్థులు ఆరోపించారు. స్పందించిన గ్రామస్థులు, తల్లిదండ్రులు హెడ్‌మాస్టర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తరువాత స్కూల్ లో జరిగే తతంగం గురించి ఎంఈవోకు ఫిర్యాదు చేసారు.

మియాపూర్ 550 ఎకరాల ప్రభుత్వ భూములను కాపాడాలి:

వామపక్ష పార్టీల డిమాండ్

స్టాలిన్ నగర్, ముజఫర్ అహ్మద్ నగర్‌లలో సీపీఐ(ఎమ్), సీపీఐ(ఎమ్-ఎమ్) మరియు ఎంసీపీఐ(యు) నాయకుల విస్తృత పర్యటన.. మియాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 100 మరియు 101 లో ఉన్న 550 ఎకరాల అత్యంత ఖరీదైన భూమి పూర్తిగా ప్రభుత్వానిదేనని ఇటీవల దేశ అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) చారిత్రాత్మక తీర్పునిచ్చిన నేపథ్యంలో, ఈ భూములపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. భూ పరిధిలో ఉన్న పేదల నివాస ప్రాంతాలైన స్టాలిన్ నగర్, ముజఫర్ అహ్మద్ నగర్ ప్రజలను పరామర్శించేందుకు, అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకత్వం మరియు ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గం పర్యటించాయి.

పట్టభద్రులారా.. ఓటు హక్కును నిర్లక్ష్యం చేయొద్దు

ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అర్హులైన పట్టభద్రులు ప్రత్యేక దృష్టి సారించాలి

ఓటు నమోదు చేసుకున్నప్పుడే ప్రశ్నించే హక్కుకు సార్థకత:

కారేపల్లి, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని మండల మాజీ సీనియర్ జర్నలిస్టు అజ్మీరా వీరన్న పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు పట్ల విద్యావంతులు నిర్లక్ష్యం ప్రదర్శించడం ఆందోళనకరమన్నారు.మండల పరిధిలో డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవడంలో చాలామంది ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యలను అర్థం చేసుకుని, వారి ఆకాంక్షలను శాసనమండలిలో బలంగా వినిపించే సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం విద్యావంతుల చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు.ఓటు హక్కును నమోదు చేసుకోకుండా ఎన్నికల సమయంలో నాయకులను ప్రశ్నించడం వల్ల ఆశించిన ప్రయోజనం ఉండదని, ప్రజాస్వామ్యంలో తమ భాగస్వామ్యాన్ని చాటుకోవాలంటే ముందుగా ఓటరుగా నమోదు కావడం ప్రతి పట్టభద్రుడి బాధ్యత అని అన్నారు. విద్యావంతులు రాజకీయ వ్యవస్థలో చురుకైన పాత్ర పోషించినప్పుడే ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన సమర్థవంతమైన నాయకత్వం బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు.కావున మండలంలోని డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు, ఇతర అర్హులైన పట్టభద్రులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని అజ్మీరా వీరన్న విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల గొంతుక బలంగా వినిపించాలంటే ప్రతి అర్హుడి ఓటు కీలకమని ఆయన పేర్కొన్నారు.

ప్రజల ఇబ్బందుల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

భూపతిరాయుని చెరువు కట్టకు కొత్త రూపు.. పిచ్చిమొక్కల తొలగింపు

సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ చొరవతో పారిశుద్ధ్య పనులు

కారేపల్లి : గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టడమే లక్ష్యంగా గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ముందుకు సాగుతున్నారు. గ్రామ అభివృద్ధితో పాటు పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారు.గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని భూపతిరాయుని చెరువు కట్టపై రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో అటుగా రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామస్తులు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేసి, చెరువు కట్టపై పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు.గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967